# భారం భరించే దేవుడు

కీర్తనలు 68:19 – ... అనుదినము ఆయన మా భారము భరించుచున్నాడు...

ప్రియ సంఘమా! ఈ రోజు మనం సజీవుల లెక్కలో ఉన్నామంటే అది మన బలం కాదు, మన శక్తి కాదు కేవలం దేవుని ఉచ్చితమైన కృప. నెలకు 70వేల రూపాయలు జీతం సంపాధిస్తూ కడుపు నొప్పి భరించలేక భవనం మీద నుండి దూకి చనిపోయాడు ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్. తల్లి తిట్టిందని బాధ భరించలేక ఉరివేసుకొని చనిపోయింది ఒక చిన్నారి. 10వ తరగతి ఫెయిలైన సంగతి ఇంట్లో తెలిస్తే తిడతారేమోనని భయపడి ఆత్మహత్య చేసుకున్నాడో విద్యార్ధి. 15 లక్షల అప్పు కట్టలేక కడుపున పుట్టిన పిల్లలను, కట్టుకున్న భార్యను చంపి తాను చనిపోయాడు ఓ వ్యాపారి. వర్షాలు పడక, వేసిన విత్తనాలు మొలకెత్తలేదని పురుగుల మందు తాగి చనిపోయాడు ఒక రైతు. ఇలా చెప్పుకుంటుపోతే ఎన్నో సంఘటనలు కనిపిస్తాయి. వీరంతా వారికున్న బాధ భరించలేక మరణాన్ని కోరుకున్నారు. వారికి ఆ బాధకంటే మరణమే తీపిగా కనిపించింది.

అనేకమంది విశ్వాసులు నా బాధ నీకేం తెలుసు. నా బాధ నీకొస్తే తెలుస్తుందని, వారి బాధలే ప్రపంచంలో అన్నిటికన్నా భారమైనవని అనుకుంటారు. కాని, బైబిల్ చెప్తుంది – మన జీవితంలో ఎదురైయ్యే బాధలు మనం భారం భరించడంలేదని, అది మనలను రక్షించిన దేవుడే భరిస్తున్నాడు. మన భారం దేవుడు భరించకపోతే ఈ రోజు మనం సజీవుల లెక్కలో ఉండేవారం కాదు.

మరి ఎందుకు మనకు బాధ వేదనలు కలుగుతున్నాయి? 1 పేతురు 5:7 – ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి. నేటి క్రైస్తవులు తమ చింతను దేవుని మీద మోపలేకపోతున్నారు. షద్రకూ, మేషాకూ, అబేద్నెగో వారి చింత యావత్తు దేవుని మీద వేసి, రాజుతో- నెబుకద్నెజరూ,యిందును గురించి నీకు ప్రత్యుత్తర మియ్యవలేనన్న చింత మాకు లేదని జవాబిచ్చారు. దేవుడు మన భారం భరిస్తాడని విశ్వాసం కలిగియుంటే క్రైస్తవుడు దేనికిని భయపడడు. భయం అవిశ్వాసానికి కారణం.

రేపటిలోగా స్కూల్ ఫీజు కట్టకపోతే స్కూల్ లోనికి రానివ్వమని నోటీసు ఇస్తే, ఆ పిల్లవాడు నా దగ్గర డబ్బులు లేవు రేపు ఎలా కట్టాలని ప్రక్క ఇంటి వారితో చెప్పుకొని బాధపడుతుంటే, తన కన్న తండ్రి చూస్తే ఎలాగుంటుంది? నిన్ను కన్న తండ్రిని నేనుండగా నీకెందుకు బాధ. కట్టేవాడిని నేనుండగా నాకు చెప్పకుండ ప్రక్కవారితో ఎందుకు చెప్పుతున్నావని తండ్రి కోపగిస్తాడు. అనుదినం నీ భారం భరిస్తాను, నీ చింత యావత్తు నా మీద వేయమని దేవుడు సెలవియ్యగా, మన బాధ దేవునికి తెలియజేయకుండ, సహాయం కొరకు ఆ యింటికి ఈ ఇంటికి, కనిపించిన ప్రతి ఒక్కరిని సహాయం కోరితే చూసే దేవునికి ఎంత బాధ కలుగుతుందో గ్రహించాలి. మన కోసం సిలువను భరించిన దేవుడు మన భారం మోయలేడా? మన కొరకు ప్రాణం పెట్టిన దేవుడు మన బాధలో సహాయం చేయలేడా?

ప్రియ సంఘమా! నీ బాధలో సహాయం కొరకు మనుష్యులను ఆశ్రయించకుండ దేవుని ఆశ్రయించడం నేర్చుకో. నీ చింత దేవుని మీద వేసి విశ్వాసముతో ధైర్యముగా ముందుకు సాగు...

**గమనిక: సీయోను సందేశం గురించి మీ అభిప్రాయములు సజెషన్ బాక్స్ లో వేయగలరు...**




# సీయోను సందేశం

**ఆధ్యాత్మిక సంఘ మాస పత్రిక**

**జులై- 2016** **సంపుటి : 2 సంచిక : 7**


**2016 సంఘ వాగ్దానము**

**అందుకు—నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను - 2 కొరింధి 12:9**

**And he said unto me, My grace is sufficient for thee: for my strength is made perfect in weakness.**

- 2 Cor 12:9

## సంఘ కాపరి లేఖ:

పవిత్రుడును, నిర్దోషియును, నిష్కల్మషుడును, ఆకాశమండలముకంటే మిక్కిలి హెచ్చైన, క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యేసుక్రీస్తు ప్రభువు నామమున మీకందరికి శుభములు.

కోడి తన రెక్కల క్రింద తన పిల్లలను ఎలాగు కాచుతుందో అలాగే మన అద్వితీయుడైన దేవుడు తన కృపా వాత్సల్యమును గడిచిన ఆరుమాసములు మన ప్రతి అవసరతలలో సహకారిగా ఉండి ఏడవ మాసములో ప్రవేశించుటకు ప్రభువు చూపిన అత్యధిక సహాయమును బట్టి కృతజ్ఞులమై ఉండాలి.

మీరందరి ప్రార్ధన సహకారము వలన గడచిన మాసము 2వ తారీఖు అమెరికా దేశము చేరగలిగితిమి. ఇంతవరకు మాకు మంచి ఆరోగ్యము అనుగ్రహించిన ప్రభువునకు వందనములు. ఎక్కువ సమయము ప్రార్ధనలో వాక్యములో గడుపుట ఆనందముగా ఉన్నది. సంఘమునకు వేల కిలోమీటర్ల దూరముగా ఉన్నా, సంఘములో జరుగు ప్రతి కార్యక్రమము వీక్షించుటకు చేయబడిన ఏర్పాటును బట్టి వందనము. ప్రాముఖ్యముగ అరుణోదయ ప్రార్ధన సమయములో అక్కడ కూడిన వారితో ఏకీభవించే తరుణము ప్రభువు అనుగ్రహించాడు. సమయము ఉంటే అరుణోదయ ప్రార్ధనలలో పాలుపొంది ప్రార్ధనలకు జవాబు పొందండి.

సంఘ పరిచర్యను, వివిధ కార్యక్రమములను సక్రమముగా నిర్వహిస్తున్న పాస్టర్ డేవిడ్ పరదేశి, ఇవాంజలిస్టులను, పరిచారకులను, యూత్ కమిటి వారిని, వారియర్స్ ను మరియు సండే స్కూల్ టీచర్సను అభినందిస్తున్నాను. ప్రత్యేకముగ ప్రతి ఆదివారం భోజనము సిద్దపరచుచున్న సహోదరీలకు సహాయపడుచున్న యవనస్తులకు వందనములు.

సంఘస్తులందరు అనగా, చిన్నారులు, యూత్ తలిదండ్రులు మరియు వృద్ధులు సంఘ కార్యక్రమములను ప్రోత్సహిస్తూ నూతన ప్రజలను సంఘమునకు పరిచయం చేయుటలో పాలి భాగస్తులుగా ఉండి, సంఘ అభివృద్ధిని ముందుకు కొనసాగిస్తారని ఆశిస్తున్నా... - రెవ. జాన్ పాల్ రెడ్డిపోగు

## నీ వస్త్రములు ఉదుకుకొంటున్నావా?

దేవుని పరిశుద్ధ నామమునకు స్తోత్రములు కలుగునుగాక! సీయోను సందేశం పాఠకులకు శుభములు.

ప్రియులారా ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు బానిసత్వం నుండి విడుదల పొంది ఎర్ర సముద్రం దాటి ప్రయాణం చేస్తు సీనాయి అరణ్యమందు పర్వతమునకు వచ్చిరి. అక్కడ దేవుడు మోషేతో - నేను ప్రజలతో మాట్లాడాలి వారు రెండు దినములు అనగా, నేడు రేపు శుద్ధిపరచుకొని తమ బట్టలు ఉదుకుకొని సిద్ధముగా ఉండుడి (నిర్గమ 19:1-11) అని చెప్పాడు.

ప్రియమైనవారలారా గమనించండి! ఇశ్రాయేలు ప్రజలందరు బయలుదేరిన నాటనుండి వారు స్నానము చేయలేదు బట్టలు ఉదుకుకోలేదు కాని, 1 కొరింథీ 10:2వ వచనంలో అందరు మేఘము క్రిందను, సముద్రములోను బాప్తీస్మము పొందిరి. అందుకని దేవుడు శుద్ధిపరచుకొని రండి మీతో మాట్లాడాలని చాలా ఆప్యాయంగా పిలిచాడు. అదే విధముగ పరలోక పరిశుద్ధ పర్వతం చేరడానికి మనం కూడా ఈ లోకమందు శుద్ధిపరచుకొని, వస్త్రములు ఉదుకుకొని రమ్మంటున్నాడు. మనమందరము బాప్తీస్మము పొందిన దినము మన రక్షణ వస్త్రములను, దీనమనస్సు అనే వస్త్రములను, స్తుతి వస్త్రములను దినదినము వాక్యము ద్వారా, ప్రభువైన యేసు రక్తము ద్వారా శుద్ధిపరచుకోవాలి అనగా ఉదుకుకోవాలి. మాలిన్యం ఉంటే రక్షణలో కొనసాగలేము, ప్రభుని సంతోషపరచలేము. రక్షణ పొందినా రక్షణ యొక్క ఐశ్వర్యాన్ని కోల్పోతాము. ఈ లోకంలో ఎక్కడ చూచిన పాపమాలిన్యమే కనిపిస్తుంది, మనం ఆ మాలిన్యం నుండి దినదినము శుద్ధీకరించబడాలి. దీనమనస్సు కలిగియుంటేనే లోకాన్ని, పాపాన్ని జయించగలుగుతాము, ప్రభువు మనస్సు కలిగి జీవించగలుగుతాము. అది లేనట్లయితే గర్వాంధులమై అపవాదికి చోటిస్తాము. కాబట్టి దీనమనస్సు అనే వస్త్రాన్ని ఉదుకుకుంటున్నామా? ప్రభుని వెంబడిస్తున్న మనం దినదినము ప్రభుని సేవిస్తూ ఉండాలని ఆశ గనుక, స్తుతి వస్త్రాలు ఎప్పుడు ధరిస్తు శుభ్రపరచుకుని ప్రభువుని సేవించాలి. ప్రభుని సంధించినప్పుడు ప్రభువు ముందు ధైర్యముతో నిలబడగలుగుతాము, ప్రభుని చేరగలుగుతాము. మనం ఎంత బిజీగా ఉన్నా అనుదినము తప్పనిసరిగ ఆత్మీయ వస్త్రాలు ఉదుకుకొనుట చాలా ప్రాముఖ్యం. ఈ ప్రకారముగ చేసినప్పుడు పరలోకములో మహిమ వస్త్రాలు పొందుకుంటాము. ...తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని కొందరు...ఉన్నారు. వారు అర్హులు గనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతో కూడ సంచరించును (ప్రకటన 3:4). ప్రభు అట్టి కృప దయచేయును గాక.



**సువార్త సాక్ష్యము:**

జగ్గయ్యపేట సువార్తకి వెళ్ళడం ద్వారా ఎన్నో ఆత్మీయ విషయాలు నేర్చుకున్నాను. అన్యజనులకు సువార్త చెప్పే అవకాశం కలిగినందున నేను ఎంతో సంతోషిస్తున్నాను. అనేకులు తమ కొరకు ప్రార్థించమని అడిగినప్పుడు నా హృదయం ఎంతగానో స్పందించింది. నశించిపోతున్న ఆత్మల రక్షణ కొరకు నా వంతు పరిచర్య చేయాలనే ఆశ ఇంకను బలపడింది. ఇటువంటి అవకాశం కల్పించిన నా ప్రభువుకి మరియు సంఘానికి నా హృదయపూర్వక వందనాలు. – J. Elizabeth

**సాక్ష్యములు :**

నా పేరు శారమ్మ ఇమామ్ . 12 సం||లు సీయోను సంఘములో దేవుని రాజ్యానికి చేరేందుకు తగినట్లుగా వాక్యముచే చెక్కబడ్డాను. రక్షించబడి బాప్తీస్మము తీసుకున్నప్పటికీ, నేను పరిపూర్ణముగా ఆత్మీయ జీవితములో ఎదుగునట్లు ఇక్కడ మలచబడ్డాను. ప్రతి మాసం సీయోను సందేశం చదువుట చాలా ఆదరణగా ఉంది. కాపరిగారు అందరిని హెచ్చరిస్తూ, దేవుడు చేసిన అన్ని కార్యాలను మరువక స్తుతించుట చాలా బాగుంది. ఈ పత్రిక అందరు చదువుటకు ముద్రిస్తున్న క్విజ్ బాగుంది. పత్రికలో వాక్యము ద్వారా చెప్పబడుతున్న సలహాలు నేను అనుదినం పాటించుట వలన ఎంతో ఆదరణ ఇస్తుంది. ప్రతి దినము సీయోను సంఘం కొరకు ప్రార్థిస్తున్నాను. - సహో. శారమ్మ ఇమామ్ .

### Why you should listen to God in all the seasons of your life.

There is a Game, " Red Light, Green Light ". The players or racers stand on one side of a field or room with the caller on the other side. When the caller yells "Green Light" the racers run towards the caller as fast as they can. When the caller yells "Red Light" everyone must halt. Now, the really advanced game players may even include "Yellow Light" and you can guess what this means "Go Slow". Everyone is a winner. As long as they eventually reach the caller. When all have arrived, the race is done.

### We are the Racers

In the Game "Red Light, Green Light", the racers never question why the callers says what he/she does. Red, Green or Yellow; this is determined by the caller whose role it is to choose the pace of the race. All the racers need to do is listen and obey accordingly.

### Tools to Win

Equip yourself for every season of the race, by becoming familiar with God's Word for each one.

Green Light : Philip 3:7,8; Hebrews 12:1,2; Titus 3:4,5

Red Light: Joshua 1:9; Psalms 27:14; 1 Peter 3:12,13

Yellow Light: Psalms 63:1; Hebrews 10:22,23; James 1:2-4

**గమనిక :**

ప్రియమైన పాఠకులు! మీరు వాక్యంలో ఇంకా లోతైన విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే క్విజ్ వేస్తున్నాము. దయచేసి కొంత సమయం కేటాయించి చదివి క్విజ్ వ్రాయుటకు ప్రయత్నం చేయగలరు. చదివి వ్రాయుట వలన క్రొత్త విషయాలు మాత్రమే కాదు ఆ సమయములో వాక్యముతో దేవుడు మీతో మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ మిమ్ములను నడిపించును.

జవాబులు వాక్యమంత వ్రాయకుండ సరియైన పదములను రిఫరెన్సులతో వ్రాయండి.

**బైబిల్ క్విజ్ 18**

## నిర్గమకాండము 16 నుండి 40 అధ్యాయములు

1. దేవుడు ఎందుకు ఇశ్రాయేలీయులు పెట్టిన మొరను విన్నాడు?
2. ఇశ్రాయేలీయులు ఎందుకు ఆభరణములు తీసి వేసారు?
3. మందిరము కట్టుటకు ఎన్ని జంతువులకు సంబంధించిన వాటిని వాడారు?
4. ఇశ్రాయేలీయులు ఏ సమయములో మాసం తిన్నారు?
5. ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయలుదేరిన తరువాత ఎన్ని రోజులలో దేవుని మందిరమును నిలువబెట్టారు?
6. సీయోను పర్వతము మీదికి దేవుడు ఎందుకు దిగివచ్చెదనని మోషే ప్రజలతో చెప్పెను?
8. ఎవరితో తరతరములవరకు యుద్ధమని మోషే అనెను?
9. మోషే మామతో ఎవరెవరు భోజనం చేసారు?
10. ఇశ్రాయేలీయులు వెళ్ళుచున్న దేశములో ఏది వారికి ఉరిగా ఉంటుంది?

**సమాధానములు వచ్చే సంచికలో**

**క్విజ్ 17 సమాధానములు:** 1. సంసోను 2. మీకా 3. గిబియా 4. యాయేలు 5. అబిమేలెకు, షెకెము 6. ఆయనను ప్రేమించు వారు 7. యేరుబ్బయులు 8. 2:16,18 9. మోషే మామ 10. సంసోను

**క్విజ్ 17 - సరియైన సమాధానములు వ్రాసినవారు:** 1.V. Ruth 2. Y. Mary Prasad 3.Jyothi Christopher 4. K. Rebecca Issac 5. K. Madhavi6. Y. Martha 7. D. Esther 8. E. Rebecca Jayarao 9. Jyothi Swaraj



**బైబిల్ క్విజ్ II**

**సండేస్కూల్ క్విజ్ 15 సంll ల లోపు పిల్లలకు**

## రోమా పత్రిక 1 నుండి 10 అధ్యాయములు

1. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఏది ఆశతో తేరి చూచుచున్నది?
2. అయ్యో,నేనెంత దౌర్భాగ్యుడను అని ఎవరు అన్నారు?
3. ఎవరు దేవుని కుమారులై యుందురు?
4. పాపము విస్తరించిన చోట అపరిమితముగా ఏది విస్తరిస్తుంది?
5. నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అబ్రహాము ఏమి చేసాడు?
6. దేవుని నమ్మువారు దేని ద్వారా నీతిమంతులుగా తీర్చబడుచున్నారు?
7. మనము ఎలాగు రక్షించబడుతామని పౌలు తెలియజేసాడు?
8. ఏమి వినుటవలన విశ్వాసము కలుగుతుంది?
9. ఎవరి పాదములు సుందరమైనవి?
10. దేవుడు ఎవరిని నిత్యజీవము ఇస్తాడని పౌలు తెలియజేసాడు?

**క్విజ్ 10 సమాధానములు:** 1. అబ్రహాము 2. శోధన సహించినవాడు ధన్యుడు 3. వాక్యము 4. జ్ఞానము 5. కృప 6. మేలైనది చేయ నెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును 7. శోధన సహించువాడు 8. విశ్వాస విషయములో 9. చెదరిపోయిన 12 గోత్రముల వారికి 10. విశ్వాస సహితమైన ప్రార్థన

**క్విజ్ 10 కి సమాధానములు వ్రాసినవారు:** 1. V. Koti Babu

**క్విజ్ 10 కి 8 సమాధానములు వ్రాసినవారు:** 1. K. Sandeep

### దేవుని మహిమార్థముగా జరిగిన గ్రామీణ సువార్త

సీయోను సందేశ పాఠకులారా గత కొన్ని సంవత్సరాలు సంఘంగా మనం గ్రామీణ సువార్త జరిగిస్తున్నాము. ఈ సంవత్సరములో రెండవసారి కృష్ణ జిల్లా, జగ్గయ్యపేట మూడు మండలాలలో దాదాపు 70 గ్రామాలలో ప్రభువు ఘనంగా జరిగించారు. సీయోను సంఘం నుండి 30 మంది సహోదరులు, సహోదరీలు, యవనస్తులు, సేవకులు పాల్గొన్నారు. జగ్గయ్యపేటలో హెబ్రోను సంఘం నుండి 12 మంది బ్రదర్స్, సిస్టర్స్ పాలుపొందినారు. రెండు టీములుగా బయలుదేరి సువార్త ప్రకటించడం జరిగింది. సహో.యాకోబు గారి కుటుంబం ఎంతో భారం వహించి అకామిడేషన్, భోజనం అన్ని చాలా చక్కగ, ప్రేమతో చూసుకున్నారు. వాతావరణం ప్రతికూలంగ ఉన్నా, వర్షాలు ఉన్నా ఆటంకంలేకుండా ప్రభుకి మహిమకరంగా జరిగించారు.

- సహోదరి హెప్సిబా పరదేశి